క్లుప్తంగా

ఖైదీలకు జైల్లోనే పరీక్షలు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

బుక్కరాయసముద్రం: రిమాండ్ ఖైదీలకు ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలను జైలులోనే నిర్వహిస్తామని విద్యాశాఖ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ గోవింద్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం రెడ్డిపల్లి వద్ద ఉన్న అనంతపురం జిల్లా జైల్లో ఖైదీలకు పరీక్షల నిర్వహణపై అవగాహన కల్పించారు. గోవింద్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జైల్లో ఉన్న ఖైదీలకు చదువుకునే వీలు కల్పిస్తోందన్నారు. జైలు సూపరింటెండెంట్ రహ్మాన్, జైలర్లు పాల్గొన్నారు.

జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మించొద్దు

గుత్తి రూరల్: చెట్నేపల్లి వంకగడ్డ వీధిలో జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మించరాదని కాలనీవాసులు కోరారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్ మహబూబ్‌బాషాకు కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన రాజగోపాల్, గీతాదేవి, లక్ష్మీ మాట్లాడుతూ చెట్నేపల్లిలోని వంకగడ్డ వీధిలో నారాయణ అనే వ్యక్తి సర్వే నంబర్ 96, 97లో వంక పోరంబోకు స్థలం తనదని చెప్పుకుంటూ అందులో సెల్ టవర్ నిర్మాణానికి పూనుకున్నారన్నారు. పనులను అడ్డుకుంటున్న తమపై అక్రమ కేసులు పెడతామని బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. స్పందించిన తహసీల్దార్ చెట్నేపల్లికి వెళ్లి పరిశీలించాలని ఆర్ఐ సందీప్, సర్వేయర్‌ను ఆదేశించారు.

వాహనాల పట్టివేత

యాడికి: అధిక లోడుతో వెళ్తున్న 7 వాహనాలను పట్టుకున్నట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి బుధవారం తెలిపారు. వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామన్నారు.

సబ్సిడీ డ్రిప్పు పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి



డ్రిప్పు పరికరాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

శింగనమల: ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు అందిస్తున్న డ్రిప్పు స్ప్రింక్లర్లను సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి తెలిపారు. బుధవారం ఇరువెందల గ్రామంలో 49 మంది రైతులకు ఈపీసీ, కుమార్ కంపెనీల ద్వారా డ్రిప్పు, స్ప్రింక్లర్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొద్ది రోజులు డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందకుండా పోయాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి టీడీపీ ప్రభుత్వంలో చేసిన అప్పులను చెల్లించి, ప్రస్తుతం రైతులకు సబ్సిడీపై డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందజేస్తున్నారన్నారు.

రేపు భూ పంపిణీ

పెద్దవడుగూరు: పెద్దవడుగూరు, పెద్దపప్పూరు, యాడికి మండలాలకు చెందిన రైతులకు 8వ విడత భూపంపిణీ కింద శుక్రవారం పట్టాలు పంపిణీ చేయనున్నారు. పెద్దపప్పూరు మండలంలోని వెంకటదాసు లక్ష్మీనారాయణరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో కార్యక్రమం జరగనుంది. పెద్దవడుగూరు మండలానికి చెందిన 105 మందికి 116 ఎకరాల భూపంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ నాగభూషణం తెలిపారు.

సమస్యలు తెలుసుకునేందుకే వార్డుల పర్యటన



హరిజనవాడలో రోడ్డుపై మురుగునీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి అర్బన్: సమస్యలు తెలుసుకునేందుకే వార్డుల్లో పర్యటిస్తున్నట్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే పెద్దారెడ్డి మున్సిపల్ కమిషనర్ జి.రవితో కలిసి స్థానిక హరిజనవాడలో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడున్న స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే పెద్దారెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అండర్ డ్రైనేజీ, విద్యుత్ సమస్య తదితర సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే తనకు ఫోన్ చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అని హరిజనవాడలోని మహిళలను ఆరా తీశారు. నాయకులు దూల రఘు, బలిజ సంఘం అధ్యక్షుడు కల్లూరు శ్రీనివాసులు, విద్యార్థి విభాగం పట్టణాధ్యక్షుడు మనోజ్, శివయ్య తదితరులు ఉన్నారు.

తాడిపత్రి: సమస్యల పరిష్కారం కోసం ఈనెల 8 నుంచి సమ్మె చేపట్టనున్నట్లు అంగన్‌వాడీ కార్యకర్తలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. యూనియన్ నేతలు జ్యోతిలత, గోవిందమ్మ, నాగేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనే ప్రభుత్వ ధ్యేయం



తాడిపత్రిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



బీకేఎస్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



గుత్తిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

తాడిపత్రి అర్బన్: ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పిలుపునిచ్చారు. అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్ వద్దనున్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా అంబేడ్కర్ బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాగరాజు, కౌన్సిలర్ రాఘవేంద్ర, ఎంపీటీసీ రవికుమార్, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు జావిద్‌ఖాద్రీ, నాయకులు గోసు రామేశ్వర్‌రెడ్డి, మనోజ్, దూల రఘు, ఎమ్మార్పీఎస్ నాయకులు గురుశంకర్,శివ, కృష్ణయ్య, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, మండల కార్యదర్శి నాగరంగయ్య, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, నారాయణప్ప, ఏసన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కె.ఓబులేసు, ఎం.కంబయ్య, పెద్దిరాజు, వెంకటశివ, వెంకటేష్, ఓబులేసు, సూరి అంబేడ్కర్ విగ్రహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు.

గార్లదిన్నె: స్థానిక బస్టాండు వద్దనున్న అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆయన వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు రవిరాజ్, కదిరప్ప, జయరాజు, ఓబులపతి ,వెంకటేష్, కుళ్లాయప్ప, రామాంజనేయులు, ఆనంద్,నాగరాజు, పుల్లన్న, ఓబిలేసు అంబేడ్కర విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పామిడి: పట్టణంలో వైఎస్సార్‌సీపీ, బీఎస్పీ, దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు ఎం రంగనాయకులు, వెంకట, సాకే ఓబులేసు పాల్గొన్నారు.

గుంతకల్లుటౌన్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఆశయ సాధనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని తెలిపారు. బుధవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేడ్కర్ వర్ధంతిని నిర్వహించారు. మెయిన్‌రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీసెల్ జోనల్ ఇన్‌చార్జ్ జింకల రామాంజనేయులు, మాజీ చైర్మన్ రామలింగప్ప, వీరశైవలింగాయత్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యుగంధర్‌రెడ్డి, రామాలయ ట్రస్ట్‌బోర్డు సభ్యుడు మల్లికార్జునశాస్త్రి, ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి జి.బావన్న, పట్టణాధ్యక్షుడు ప్రతాప్, కౌన్సిలర్లు చాంద్‌బాషా, సుధాకర్, రవి, కోఆప్షన్‌సభ్యులు ఫ్లయింగ్‌మాబు, నూర్‌నిజామి, మాజీ పార్టీ టౌన్ కన్వీనర్ ఎద్దుల శంకర్, వార్డు ఇన్‌చార్జ్‌లు మాచర్ల శివ, పీఎస్.మస్తాన్, రంగన్న, హరి, వెంకటేష్, పరుశురాముడు, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ మిషనర్ మల్లికార్జున అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే బీజేపీ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పార్టీ జిల్లా కార్యదర్శి విశ్వనాథ్, నియోజకవర్గం కన్వీనర్ బండారు కృష్ణమూర్తి, పట్టణ అధ్యక్షుడు వడ్డేరమేష్,సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దామని గుంతకల్లు డీఆర్ఎం మనీష్ అగర్వాల్ పిలుపునిచ్చారు. స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో గురువారం అంబేడ్కర్ వర్ధంతి జరుపుకున్నారు. డీఆర్ఎంతోపాటు ఏడీఆర్ఎం సుధాకర్, సీనియర్ డీపీఓ జయశంకర్‌చౌహాన్, సీనియర్ డీపీఓ కొర్డినేషన్ అక్కిరెడ్డి హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేద కుటుంబంలో జన్మించి భారత రాజ్యాంగం ద్వారా బడుగ, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. అంతకు ముందు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎస్‌సీఆర్ఎంయూ గుంతకల్లు డివిజన్ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ గుంతకల్లు డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా పాల్గొన్నారు.

శింగనమల: డా.బి.ఆర్ అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఎస్సీ,ఎస్టీ పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు కుళ్లాయప్ప అన్నారు. లోలూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆయన అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

యాడికి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని యాడికి ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయమ్మ, ఎంఆర్‌పీఎస్ నాయకుడు పుల్లయ్య అన్నారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలోఅంబేడ్కర్ వర్ధంతిని నిర్వహించారు. నాయకులు సూరి, హోటల్ ఇన్నయ్య, పందు శ్రీరాములు, ఆది, కుళ్లాయప్ప, గిరి, టైలర్ పుల్లయ్య తదితరులు ఉన్నారు.

గుత్తి: పట్టణంలోని మన్రో సత్రం సమీపంలో ఉన్న డాక్టర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆయన వర్ధంతిని బుధవారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్‌పర్సన్ బిందె వరలక్ష్మి, ఎంపీపీ విశాలాక్షి అంబేడ్కర్ గొప్పతనాన్ని వివరించారు. సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్ యాదవ్, కౌన్సిలర్లు వాల్మీకి శివ, నజీర్, వరదరాజులు, నరేష్, ఫరూక్, కేవీ రమణ, అరవింద్ బాబు,వెంకట సుబ్బయ్య, ఖాజాఖాన్, పట్టణ కన్వీనర్ పీరా, సచివాలయ కన్వీనర్ రంగస్వామి, సీనియర్ నాయకులు వెల్డింగ్ అబ్దుల్ రవూఫ్, నారాయణస్వామి, శేషు, పురుషోత్తం, సీవీ రంగారెడ్డి, సునీల్ , రమేష్‌రెడ్డి , ఖురేషి అన్వర్ పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని జెడ్పీటీసీ భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం తాహసీల్దార్ కార్యాలయం సమీపంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆయన వర్ధంతిని వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించారు. సర్పంచ్ పార్వతి, నార్పల ఎంపీపీ నాగేశ్వర రావు, ఎస్సీ, ఎస్టీసెల్ కన్వీనర్లు కాటమయ్య, సాకే లక్ష్మీనారాయణ, నారాయణ, గంగరాజు, నాగేశ్వరరావు, కుళ్లాయప్ప, రాచేపల్లి నాగభూషణ, ఆదినారాయణ, నీలకంఠ, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డీఆర్ఎం మనీష్ అగర్వాల్



గుంతకల్లులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ భవాని, నాయకులు

పెద్దవడుగూరు: అంబేడ్కర్ ఆశయసాధనకు కృషి చేద్దామని తహసీల్దార్ నాగభూషణం, ఎస్ఐ శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ నేతలు కత్తుల కొండయ్య, వెంకటనారాయణ, భూపతి, రంగస్వామి, రామాంజనేయులు పేర్కొన్నారు. బుధవారం పి.వీరన్నపల్లి, పెద్దవడుగూరు, రావులుడికి తదితర గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాల వద్ద ఆయన వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. నాయకులు సుంకన్న, రామాంజనేయులు, నాగరాజు, కిట్టు, నగేష్ పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: మండల కేంద్రంలో బుధవారం బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు, ఉద్యోగులు, మైనార్టీ నాయకులు నిర్వహించారు. జై భీమ్ రావ్ భారత్ పార్టీ నాయకులు వీర నాగరాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు ఆదినారాయణ, సీపీఐ మండలాధ్యక్షుడు చింత పురుషోత్తం, రాముడు, బాలచంద్ర అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

నార్పల: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. సిద్ధరాచర్లలో సర్పంచు రామాంజనేయులు అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

బస్సుయాత్ర జయప్రదం చేద్దాం



మాట్లాడుతున్న ఉదయ్‌కిరణ్

గుంతకల్లు: ఈ నెల 9న గుంతకల్లు నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేసుకుందామని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు డేరంగుల ఉదయ్‌కిరణ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బీసీ సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన మంచిని వివరించేందుకు చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలో ప్రతి బీసీ కుటుంబ సభ్యుడు పాల్గొనాలని కోరారు. ఎమ్మెల్యే వైవీఆర్ జగనన్న బాటలో నడుస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెద్ద పీట వేశారని గుర్తు చేశారు.

కుల గణనపై అవగాహన



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు

గుత్తి: మున్సిపల్ కౌన్సిల్ హాల్లో బుధవారం కుల గణనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజకీయ పార్టీలు, కుల సంఘాల నేతలు, కౌన్సిలర్లు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, కుల గణన సర్వే సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్ పర్సన్ బిందె వరలక్ష్మి, ఏఎస్‌డబ్ల్యూఓ రాధిక కుల గణన సర్వేను ఏలా చేయాలో వివరించారు.

పామిడి: మండలంలో కులగణన సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎంపీపీ భోగాతి మురళీమోహన్ రెడ్డి కోరారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో కులగణన సర్వేపై సమావేశం జరిగింది. ఎంపీడీఓ డీ ప్రభాకర్‌నాయక్, డీటీ జీ లక్ష్మీనారాయణరెడ్డి కుల గణన సర్వే తీరును వివరించారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దత్తు, ఈఓఆర్డీ బీవీ శశికళ, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: కుల గణన పారదర్శకంగా చేపడతామని మున్సిపల్ కమిషనర్ జి.రవి పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కాన్ఫరెన్స్ హాలులో వివిధ కుల సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బాబయ్య, ఎస్టీ సంఘం నేత నాగభూషణం పాల్గొన్నారు.

నార్పల: ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం కులగణనపై సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ దివాకర్, తహసీల్దార్ హరికుమార్ సర్వే తీరును తెలియజేశారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సాధికార బస్సుయాత్ర జయప్రదం చేయండి

• ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి



గుత్తిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుత్తి: ఈ నెల 9వ తేదీన గుంతకల్లులో జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్యలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజా ప్రతినిధులు సామాజిక బస్సు యాత్ర సభలో వివరిస్తారన్నారు. మండలం నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్ పర్సన్ బిందె వరలక్ష్మి, ఎంపీపీ విశాలాక్షి, మార్కెట్ యార్డు చైర్మన్ సునీలా యాదవ్, మాజీ జెడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్ యాదవ్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మల్లయ్యయాదవ్, పట్టణ, మండల కన్వీనర్లు పీరా, సుభాష్‌రెడ్డి, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, బీసీ సెల్, ఎస్సీ సెల్ నాయకులు బేడల వెంకటరాముడు, భీమలింగ, మైనార్టీ నాయకులు జీఎం బాషా, వెల్డింగ్ అబ్దుల్ రవూఫ్, రామరంగారెడ్డి, ఓబులయ్య, ఖురేషి అన్వర్,మర్తాడు అన్సార్, మర్తాడు దాదా పీర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పామిడి: ఈ నెల 9వ తేదీన గుంతకల్లులో తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి కోరారు. బుధవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన పార్టీశ్రేణులతో మాట్లాడారు. ఏ ప్రభుత్వం చేయలేనంతా అభివృద్ధి జగన్ సర్కారు చేసి చూపిందన్నారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీవర్గాలకు అన్నివిధాలుగా ప్రోత్సాహం ఇచ్చిందన్నారు. ఆయావర్గాలకు ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని తెలియజేసేందుకే సామాజిక సాధికార బస్సు యాత్ర చేపట్టిందన్నారు. యాత్రకు మండలం నుంచి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు తరలిరావాలని కోరారు. మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, పట్టణ, రూరల్ కన్వీనర్లు జోజోడే కుమార్, కే నారాయణరెడ్డి, పట్టణ వైస్ కన్వీనర్ శివారెడ్డి, రూరల్ సచివాలయ కన్వీనర్ ఎం కుమార్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఎన్ అనిమిరెడ్డి, ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు మూలి నాగేశ్వర్‌రెడ్డి, పార్వతీశ్వర్‌రెడ్డి, రజాక్‌వలి, అబుసాలేహా, సర్పంచ్‌లు డీసీ ముత్యాల్‌రెడ్డి, వెంకటేష్‌నాయక్, నక్కా ఓబులేసు, శీనా, ఆది, రమణారెడ్డి, చుక్కలూరు రామచంద్రారెడ్డి, శివ, హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి సీఎం వైఎస్ జగన్



పరికరాలు అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతుల పక్షపాతి అని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే పెద్దపప్పూరు మండలం తబ్జుల గ్రామానికి చెందిన రైతు నారాయణస్వామికి జలకళ పథకం కింద విద్యుత్ మోటారు, స్టార్టర్ పెట్టె తదితర వాటిని అందించారు. జలకళ కింద తవ్విన బోరులో పుష్కలంగా నీరు లభించిందని రైతు సంతోషం వ్యక్తం చేశారు. తనను అన్నివిధాలుగా ఆదుకుంటున్న జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నాడు. పెద్దపప్పూరు ఎంపీపీ రామిరెడ్డి, మండల కన్వీనర్ అమర్‌నాథరెడ్డి, చాగల్లు సూర్యనారాయణరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు అమర్‌నాథరెడ్డి, రామాంజులరెడ్డి పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

బుక్కరాయసముద్రం: చెన్నంపల్లి గ్రామంలో గురువారం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంకే నరేష్ తెలిపారు. ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

గుండెపోటుతో వీఆర్‌ఏ మృతి

పెద్దవడుగూరు: మండల కేంద్రంలో వీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న వెంకటాచలపతి(49) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. తహసీల్దార్ నాగభూషణం గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియలకు రూ.10 వేలు నగదు అందజేశారు. వీఆర్వోల సంఘం నాయకులు రమేష్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వీఆర్ఏల సంఘం నాయకులు రామన్న, సుబ్రమణ్యం ,నారాయణస్వామి పాల్గొన్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

తాడిపత్రిటౌన్: పెద్ద పొలమడ గ్రామానికి చెందిన బోయ తిరుపాలు (70) బుధవారం చల్లవారిపల్లి గ్రామ సమీపంలో రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడాడు. అనారోగ్య కారణంగా ఆత్మహత్యకు పాల్పడినట్లు జీఆర్‌పీ ఎస్ఐ నాగప్ప తెలిపారు.

గనుల తవ్వకంపై రేపు ప్రజాభిప్రాయ సేకరణ

యాడికి: చందన ఉన్నత పాఠశాల వద్ద శుక్రవారం గనుల తవ్వకంపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బాలమ్మ బుధవారం తెలిపారు. గ్రామంలోని సర్వే నం: 728లో మెస్సర్స్ మురళీకృష్ణస్టోన్ క్రషర్, సర్వే నం:728లోని మెస్సర్స్ బీఎస్ఎస్ మినరల్స్‌కు సంబంధించి 9.165 హెక్టార్లలో గనుల తవ్వకంపై ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తామన్నారు.

'ఆడుదాం..ఆంధ్రా'లో సత్తాచాటండి



కిట్లను పరిశీలిస్తున్న కమిషనర్ మల్లికార్జున

గుంతకల్లుటౌన్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం..ఆంధ్రా పోటీల్లో యువతీ యువకులు పాల్గొని తమ చాటాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. పోటీలకు సంబంధించి సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ స్కూల్‌కు చేరిన కిట్లను ఆయన పరిశీలించారు. క్రీడాచరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో 15 ఏళ్లు పైబడిన వారంతా పోటీల్లో భాగస్వామ్యులయ్యేలా ఓపెన్ మీట్‌ను నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్లు, మెమెంటోలు, నగదు బహుమతులను అందజేయనున్నట్లు ఆయన తెలియజేశారు. క్రీడల్లో పాల్గొనదలచిన వారు తమ పేర్లను సచివాలయాలు లేదా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంఈ గురప్పయాదవ్, ఆర్ఓ నాసిర్‌హుసేన్, ఏఈ హరికృష్ణ పాల్గొన్నారు.

శింగనమల: ఆడుదాం ఆంధ్రా పోటీలకు సంబంధించిన కిట్లను బుధవారం ఎంఈఓ నరసింహరాజు గ్రామ సచివాలయ కార్యదర్శులు, పీడీలకు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన వారికి సూచించారు. ఈఓఆర్డీ మురళీకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శ్రీనివాసులు, పీడీ నందకుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కుళ్లాయిస్వామికి రూ.3.16 లక్షల ఆదాయం

నార్పల: గూగూడు కుళ్లాయిస్వామికి చెక్కర, తలనీలాల సేకరణ ద్వారా రూ.3,16,726 ఆదాయం వచ్చిందని ఈఓ శోభ బుధవారం తెలిపారు. చెక్కర ద్వారా రూ.2,08,576, తలనీలాల ద్వారా రూ.1,08,150 వచ్చిందన్నారు. సర్పంచు రమణకుమారి, ఆలయ కమిటీ చైర్మన్ శివశంకర్‌రెడ్డి ఉన్నారు.

పోస్టల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

శింగనమల: కేంద్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని పోస్టల్ ఉద్యోగులు కోరారు. శింగనమలలో పోస్టాఫీస్ వద్ద బుధవారం సమ్మె నిర్వహించారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిష్టయ్య, పోస్టల్ సొసైటీ డైరెక్టర్ సూర్యనారాయణరెడ్డి, ఉద్యోగులు అబ్దుల్ నబీ, సత్యమూర్తి, బాలకృష్ణారెడ్డి, సాయికుమార్, నరేష్, దీపిక పాల్గొన్నారు.

ఎస్‌హెచ్‌ఓగా ట్రైనీ డీఎస్పీ హేమంత్‌కుమార్

తాడిపత్రి అర్బన్: తాడిపత్రి అర్బన్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా ట్రైనీ డీఎస్పీ బి.హేమంత్‌కుమార్ బుధవారం రాత్రి బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన అర్బన్ పరిధిలోని నేరాలు, వాటి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సీఐ హమీద్‌ఖాన్‌ను అడిగి తెలుసుకున్నారు.

జగనన్న పాలనలో సర్వతోముఖాభివృద్ధి



తాడిపత్రి మండలం యర్రగుంటపల్లిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్: జగనన్న పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోందని జెడ్పీటీసీ రమణమ్మ పేర్కొన్నారు. బుధవారం యర్రగుంటపల్లి సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె సచివాలయంలో సంక్షేమబోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఎంపీటీసీ కిశోర్‌రెడ్డితో కలిసి వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరరెడ్డి, నాయకులు సూర్యనారాయణ, సురేంద్రరెడ్డి, బాలకృష్ణ, క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్ : స్థానిక పాత మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల వద్దనున్న సచివాలయంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దూదేకుల బాబయ్య మాట్లాడుతూ జగనన్న పాలనలో రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధిస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు జావిద్‌ఖాద్రీ, నాయకులు వాసు, మహానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లుటౌన్: రాష్ట్రంలోని భావితరాల బంగారు భవిష్యత్తు జగనన్నతోనే సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్.భవాని పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 12,13,30 వార్డుల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండాలను ఆమె ఎగురవేశారు. అనంతరం సచివాలయాల్లో సంక్షేమ బోర్డులను ఆవిష్కరించారు. 30వ వార్డు కౌన్సిలర్ చాముండేశ్వరి, 12,13 వార్డు ఇన్‌చార్జ్‌లు ఎల్లప్ప, హరినాథరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు జింకల రామాంజినేయులు, ఖలీల్ పాల్గొన్నారు.

యాడికి: రాయలచెరువు నం:1 సచివాలయంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు తలారి అరుణ, ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. సచివాలయాల మండల కన్వీనర్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.